క్లుప్తంగా

మునగపాకలో డీఎస్పీ పర్యటన

మునగపాక: పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ శనివారం మునగపాకలో పర్యటించారు. గ్రామంలో ఇటీవల నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణకు సంబంధించి ఆయన దళితవాడ, సంతబయిల వినాయక గుడి ప్రాంగణంలో పలువురి నుంచి వివరాలు సేకరించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

పండగ నిర్వహణపై సమావేశం నేడు

మునగపాక: స్థానిక పంచాయతీ కార్యాలయంలో పరదేశమ్మతల్లి పండగ సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ వేగి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న పరదేశమ్మతల్లి పండగను ఘనంగా నిర్వహించనున్నామన్నారు. ఇందుకు సంబంధించి గ్రామపెద్దలతోపాటు గ్రామస్తులు పండుగ విజయవంతానికి సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

డ్వాక్రా గ్రూపులకు రుణాలు మంజూరు



డ్వాక్రా మహిళలకు చెక్కును అందిస్తున్న ఎంపీడీవో జయప్రకాష్‌రావు

పాయకరావుపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలో 26 డ్వాక్రా సంఘాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రూ.2.69 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వెలుగు సీసీ దేవతారెడ్డి తెలిపారు. 270 మంది మహిళలకు ఈ రుణ సౌకర్యం కల్పించామన్నారు. ఈ మేరకు బ్యాంకు చెక్కును ఎంపీడీవో జయప్రకాష్‌రావు మహిళలకు అందించారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



పూల మొక్కలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్

మునగపాక: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ కోరారు. స్థానిక బీసీ కాలనీలో ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందిన విశ్రాంత ఉద్యోగి మళ్ల కృష్ణ సంతాప సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల, మామిడి, ఇతర మొక్కలను పంపిణీ చేశారు. ప్రసాద్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాభివృద్ధి కోసం కృష్ణ తనవంతు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, పెద్దలు ఆడారి గంగమహేష్, ఆడారి శ్రీరాములు, ఆడారి గోపి, మాధవి, కృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



తిమ్మాపురంలో మహిళలకు చీరలు అందజేస్తున్న సర్పంచ్

ఎస్.రాయవరం: మహిళలను నిత్యం గౌరవించబడాలని మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు, సర్పంచ్ కర్రి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపురం గ్రామ సచివాలయంలో మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. 20 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ– 2 నాగంబోయిన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాము, నూకరాజు, సచివాలయ సిబ్బంది రమణ, ధన్‌రాజు, సునీల్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లకు సన్మానం



మహిళలను సత్కరించిన డాక్టర్ ప్రసాద్

పాయకరావుపేట: మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలో హైమా నేత్రాలయం డాక్టర్ పసగడుగుల శివరాజా ప్రసాద్ ఏఎన్‌ఎంలను, ఆశా వర్కర్లను, అంగన్‌వాడీ టీచర్లను సత్కరించారు. టీడీపీ మండలాధ్యక్షుడు పెద్దిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. నాతవరం తహసీల్దార్ అడపా వేణుగోపాల్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు అడపా ప్రకాష్, వేములపూడి అప్పారావు, వైద్యురాలు సువర్ణ పాల్గొన్నారు.



నక్కపల్లిలో మహిళా ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న దృశ్యం



మహిళా కానిస్టేబుల్‌ను సత్కరించిన సీఐ, ఎస్‌ఐలు



ఎంపీడీవోను సత్కరిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎంపీడీవో ఉషారాణి



వెలుగు కార్యాలయంలో మహిళా ప్రజాప్రతినిధులను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మహిళలే మహారాణులు



ఎంపీపీ పార్వతిని సత్కరిస్తున్న ఎంపీడీవో జయప్రకాష్‌రావు



అడ్డురోడ్డులో మానవహారం నిర్వహించిన విద్యార్థులు



ఎన్జీవో హోంలో మాట్లాడుతున్న పట్టణ ఎస్సై సావిత్రి



స్వయం సహాయక సంఘాలకు రుణాల చెక్కును అందజేస్తున్న అధికారులు

మహిళలు ఇంటిని చక్కబెట్టడమే కాదు.. ఇతర రంగాల్లోనూ తమదైన కీలక పాత్ర పోషిస్తున్నారు. పురుషులకు దీటుగా పని చేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. ప్రెజెంటేషన్, బోర్డ్ మీటింగ్స్, సేల్స్, వివిధ రంగాలలో రాణిస్తూ సమర్థులుగా నిరూపించుకుంటున్నారు. ఎంతటి కష్టాన్నైనా విజయంగా మలుచుకుని మరింతగా దూసుకుపోతున్నారు.

నక్కపల్లి: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోను రాణించడం గర్వంగా ఉందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నక్కపల్లి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పురుషులతో సమానంగా మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించి తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో ఎన్నికల్లో సైతం పోటీ చేసి పదవులను చేపట్టడం గర్వంగా ఉందన్నారు. నక్కపల్లి ఎంపీపీగా ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలిగా గోసల కాసులమ్మ వ్యవహరిస్తున్నారన్నారు. మండలంలో సగం పంచాయతీల ఎంపీటీసీ స్థానాల్లో మహిళలే ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీలతోపాటు మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్వాక్రా సంఘాలకు రూ.2.39 కోట్ల బ్యాంకు లింకేజీ రుణం అందజేశారు. ఎంపీడీవో సీతారామరాజు, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఐకేపీ ఏపీవో శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మునగపాక: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో ఎం.ఉషారాణి కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం స్థానిక మండల పరిషత్ హాలులో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారిత సాధించేలా కృషి చేయాలన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు బాసటగా నిలవాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడాలన్నారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, తహసీల్దార్ ఎస్.ఆదిమహేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యాధికారి నంది విమలగిరి, వెలుగు ఏపీఎం బాలరాజు, మండల పరిషత్ సూపరింటెండెంట్ ప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాయకరావుపేట: మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, వ్యాపారపరంగా అభివృద్ధి చెందిననాడే పురోగతి లభిస్తుందని ఎంపీడీవో జయప్రకాష్‌రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇసరపు పార్వతిని ఘనంగా సత్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయం సీఈవో సీహెచ్ఆర్‌కే వర్మ పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్: పట్టణం, మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన రూ.1.26 కోట్ల రుణానికి సంబంధించిన చెక్కును మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు. పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై జరిగిన ర్యాలీని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ ప్రారంభించారు. కళాశాలల విద్యార్థినులు మానవహారంగా ఏర్పడి మహిళల ప్రాముఖ్యతను తెలియజేసేలా నినాదాలు చేశారు. లైనుకొత్తూరు మండల సమాఖ్య(వెలుగు) కార్యాలయంలో ఆర్పీలను ఘనంగా సత్కరించారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీవో హోంలో నిర్వహించిన వేడుకల్లో పట్టణ ఎస్సై కే సావిత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వర్తమానంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.

రాంబిల్లి(అచ్యుతాపురం): రాంబిల్లి ఆర్‌వైడీఎస్ కార్యాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీవో మాధవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. రూరల్ యూత్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న టైలరింగ్, కంప్యూటర్, చేతివృత్తులలో నైపుణ్యం సాధించి ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు. వాడనర్సాపురం మాజీ సర్పంచ్ ఎర్రయ్య, వైద్యాధికారి మాధవి, సుబ్బలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా చట్టం సహకారంతోపాటు, ప్రభుత్వ సదుపాయాలు కల్పన ఉందని అడ్డురోడ్డు సీఐ రామకృష్ణ తెలిపారు. అడ్డురోడ్డు కూడలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్కిల్ కార్యాలయంలో మహిళలు, విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. చేసే పనిలో నిబద్ధత ఉంటే తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సహకరిస్తారన్నారు. చదువులో బాగా రాణించి పర్మినెంట్ సెక్టార్లలో నిలదొక్కుకునేలా ఎదగాలన్నారు. అనంతరం మహిళా కానిస్టేబుళ్లను సత్కరించారు. డ్రాయింగ్, వ్యాసరచన తదితర పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్.రాయవరం ఎస్‌ఐ విభీషణరావు, ప్రజ్ఞా కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు సత్కారం



మానవహారంగా ఏర్పడిన పోలీసు సిబ్బంది



మహిళా పోలీసులకు జ్ఞాపికలను అందించిన సీఐ అప్పన్న

పాయకరావుపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ జి.అప్పన్న గ్రామ సచివాలయ మహిళా పోలీసులను ఘనంగా సత్కరించారు. మండలంలో 25 సచివాలయ పోలీసులకు దుశ్శాలువాలు కప్పి జ్ఞాపికలను అందించారు. పట్టణ మెయిన్ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని, తద్వారా సమాజానికి వెలుగునిస్తుందన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ నుంచి లక్ష్మీ థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడి మహిళాభివృద్ధే సమాజ ధ్యేయం అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ పురుషోత్తం, సచివాలయ పోలీసులు పాల్గొన్నారు.

మహిళలు ఉన్నతంగా రాణిస్తున్నారు



జెడ్పీటీసీ ఉమాదేవిని సత్కరిస్తున్న ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, వెలుగు సిబ్బంది



కోటవురట్లలో విద్యార్థినులకు బహుమతులు అందించిన ఎస్‌ఐ రమేష్

కోటవురట్ల: మహిళలు అన్ని రంగాల్లో తమకంటూ ప్రత్యేక ముద్రవేసుకుని రాణిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యురాలు సిద్ధాబత్తుల ఉమాదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళలు తలచుకుంటే సాధించలేనిది లేదన్నారు. ఓ గృహిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఇంటిని చక్కదిద్దుతూ విద్య, క్రీడలు, రాజకీయంగా సత్తా చాటుతున్నారన్నారు. అనంతరం ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, వెలుగు సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎస్‌ఐ రమేష్ ఆధ్వర్యంలో కేజీబీవీ, జెడ్పీ బాలికోన్నత పాఠశాల, పాములవాక జెడ్పీ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీసు స్టేషన్ నుంచి ర్యాలీ చేసి మహిళల గొప్పతనాన్ని వివరించారు. పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దిరాజుపాలెంలో మహిళా ఉద్యోగులకు సత్కారం



మహిళా ఉద్యోగులను సత్కరించిన నాని

పాయకరావుపేట: మండలంలోని గోపాలపట్నం పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను భారత చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ నాయకుడు కొర్ని నాని యాదవ్ శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్య, సచివాలయ, అంగన్‌వాడీ ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నానియాదవ్ మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ స్ఫూర్తితో నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

11న చలో విజయవాడ



ఏపీఎంకు వినతి పత్రం ఇస్తున్న వీవోఏలు

నక్కపల్లి: మూడు నెలలుగా వేతనాలు అందక పస్తులతో విధులు నిర్వర్తిస్తున్నామని, తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11న చలో విజయవాడ ధర్నాకు తరలి వెళ్తున్నామని వీవోఏలు పేర్కొన్నారు. శనివారం వారంతా ఏపీఎం శ్రీనివాస్‌కు నోటీసు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సమస్యలు పరిష్కరిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మూడు సంవత్సరాల కాలపరిమితి జీవో విడుదల రద్దు చేస్తామని పది లక్షల ఎక్స్‌గ్రేషియా అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడుస్తున్నా వాటిని నెరవేర్చలేదన్నారు. తమ డిమాండ్లు, న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోరుతూ ఈ ధర్నాను విజయవంతం చేయాలని వీవోఏల సంఘ నాయకులు దమ్ము సూరిబాబు, కే సత్యనారాయణ కోరారు.

ఉపాధి పనులు కల్పించాలని పాదయాత్ర

రావికమతం: గిరిజనులు, సీపీఎం నాయకులు కొండ శిఖర గ్రామాలకు ఉపాధి పనులు కల్పించాలని ప్రజా చైతన్య యాత్ర పేరిట పాదయాత్ర నిర్వహించారు. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ నేరేడు బంధ నుంచి బంగారు బందల గ్రామం వరకు యాత్ర కొనసాగింది. చీమలపాడు పంచాయతీ కొండ శిఖర గ్రామాలైన నేరేడుబంధ, జీలుగులోవ, సోంపురం, బంగారు బందలు గ్రామాల్లో 30 కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరికి ఉపాధి పనులు కల్పించలేదని వాపోయారు.

ఇదేనా గంజాయి నిర్మూలన?

- యువత మత్తుకు బానిసలవుతున్నా పట్టించుకోరా?
- మండల సర్వసభ్య సమావేశంలో ఎక్సైజ్ పోలీసులను నిలదీసిన ఎంపీపీ గోవింద్



జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణిని సత్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బోదెపు గోవింద్

యలమంచిలి రూరల్: 'యలమంచిలి పట్టణంతోపాటు మారుమూల గ్రామాలకూ విచ్చలవిడిగా గంజాయి సరఫరా అవుతోంది. యువత, విద్యార్థులూ దీని మత్తుకు బానిసలవుతున్నారు. ఇదేనా కూటమి ప్రభుత్వ పనితీరు.. గత వైఎస్సార్‌సీపీ హయాంలో ఎక్కడైనా గంజాయి దొరికితే విపరీతంగా చెడు ప్రచారం చేసిన కూటమి నేతలు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, దానిని మరిచిపోయారని యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఎంపీపీ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సులభంగా లభ్యమవుతుండడంతో యువత పెడదోవ పడుతుందన్నారు. దీనికి ఎక్సైజ్ పోలీసులు సమాధానం ఇస్తూ ప్రభుత్వం గంజాయి నిర్మూలన కోసం ఈగిల్ పేరుతో ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. గంజాయి వినియోగం, అక్రమ సరఫరాపై నిరంతరం నిఘా పెట్టామన్నారు. అంతకుముందు మండల సమావేశానికి రెవెన్యూ శాఖ నుంచి అధికారులెవరూ హాజరు కాకపోవడంపై ఎంపీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే హాజరైనప్పుడు మాత్రమే రెవెన్యూ అధికారులు సమావేశానికి వస్తున్నారన్నారు. ఇలా పక్షపాత వైఖరి వ్యవహరిస్తే మండల సమావేశాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారం ఎలా అవుతుందో చెప్పాలన్నారు. ఇకముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కొండలరావును కోరారు. కృష్ణాపురం జగనన్న కాలనీ, ఎస్సీ కాలనీలతో పాటు కొన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశంలో ప్రస్తావించారు. అనంతరం జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి, మహిళా సర్పంచ్‌లు, మహిళా ఎంపీటీసీలను సత్కరించారు. వైస్ ఎంపీపీ రాజాన శేషు, రేగుపాలెం, కృష్ణాపురం సర్పంచ్‌లు రాజాన మహాలక్ష్మి, వర్రే గాంధీ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆడపిల్ల పుడితే లక్ష్మీదేవిగా భావించాలి



విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన ఎస్‌ఐ సుధాకర్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ సత్యవతి

- మాజీ ఎంపీ సత్యవతి

అచ్యుతాపురం రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం అచ్యుతాపురంలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడ రహదారుల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మహిళల గౌరవాన్ని ఎస్‌ఐ సుధాకర్ చాటి చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన అన్నారు. అనకాపల్లి మాజీ ఎంపీ బి.వి సత్యవతి మాట్లాడుతూ ఇంట్లో ఆడపిల్ల పుడితే లక్ష్మీదేవి పుట్టిందని భావించాలన్నారు. వైద్య వృత్తి ద్వారా సమాజానికి ఎంతో సేవ చేశానన్నారు. ఇదే వృత్తిలో మహిళలకు గౌరవం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని ప్రతి విద్యార్థి గుర్తించి విలువలతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనా విధానంతో సమాజంలో సేవా భావం కలిగి ఉండాలన్నారు. మాతృత్వం కోసం తమ ప్రాణాలనే పణంగా పెట్టి జన్మనిస్తున్న తల్లికి పిల్లలు ఎన్నడూ కంటతడి పెట్టకుండా చూసుకోవాలన్నారు.

విద్యార్థి దశ నుంచే లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

తుమ్మపాల: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ డీజీఎం కె.సత్యనారాయణ తెలిపారు. శనివారం రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో వార్షికోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతోపాటు ఆరోగ్యం కాపాడుకుంటూ వ్యాయామం చేయాలన్నారు. ఆర్థికం చాలా అంశాలపైన అవగాహన పెంచుకోవాలన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణం రేపు



కరపత్రాలను విడుదల చేస్తున్న ఈవో రాజసులోచన, చైర్మన్ శ్రీనివాసరావు

అనకాపల్లి: దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక దేముని గుమ్మం స్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 10న స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో టి.రాజసులోచన, చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఇక్కడ ఆలయంలో కల్యాణోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 9న రాత్రి 7 గంటలకు స్వామివారి సంకల్పం, 10న స్వామివారి ఊరేగింపుతోపాటు కల్యాణం నిర్వహిస్తామన్నారు. 13న గరుడ వాహన సేవ, 14న డోలోత్సవం, 15న మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పులకండం గిరిబాబు, ప్రలకండం ప్రసాద్‌బాబు, ఆలయ ధర్మకర్తలు గోలి మురళి, సీహెచ్ నూకరాజు, వేదుల సూర్యప్రభ, కొణతాల అరుణ, సోమాదుల తులసి పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 7/2020 O.S. No. 171/2012

Between:
పడమట సుబ్బలక్ష్మి .. DHR
And
ప్రగడ అన్నపూర్ణ .. JDR

పై నెంబరు అమలులో DHR వారికి చెల్లించవలసిన డిక్రీ బాకీ వగైరాలు రాబట్టు నిమిత్తం ఈ JDR యొక్క దిగువ షెడ్యూలు స్థిరాస్తి వేలం నిమిత్తం **తే. 24-03-2025**న వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం సదరు పై కోర్టులో 10:30 గం॥ నుండి సాయంత్రం 5-00 గం॥ల వరకు వేలం కాబడును. సదరు వేలంలో పాల్గొనదలచిన వారు పాల్గొని వేలం పాట పాడుకొనవచ్చునని ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమైనది.

షెడ్యూలు

విశాఖపట్నం జిల్లా, యలమంచిలి సబ్ రి॥ యలమంచిలి మండలం, యలమంచిలి టౌన్, 8th Ward, 14th Block, C.P. పేట ఏరియా, పడమట దిక్కున పంచాయితీ రోడ్డులో ఖాళీ స్థలం మరియు RCC స్లాబు ఇల్లు డోర్. నెం. 14-71 గల ఇంటికి హద్దులు.
తూ॥ప॥ 36 అడుగులు (10.97 చ॥మీ॥)
ఉ॥ద॥ 47 అడుగులు (14.325 చ॥మీ॥)
మొత్తం 188 చ॥గ॥లు (152.92 చ॥మీ॥)
హద్దులు: తూర్పు: మైనం శంకరరావు స్థలం, దక్షిణం: కొఠారు నానాజీ స్థలం, పడమర: సంతగోడ, ఉత్తరం: నిమ్మకాయల తమ్మిరాజు స్థలం.
డి.హెచ్.ఆర్.విలువ రూ॥ 10,00,000
అప్‌సెట్ విలువ: రూ॥ 15,00,000
మార్కెట్ విలువ: రూ॥ 26,10,000 వేలం తేది: 24-03-2025
యలమంచిలి N.R.S.T. ROY, అడ్వకేట్,
తేది.08-03-2025 యలమంచిలి, సెల్: 94407 87877
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ఇవ్వడం అయినది)